
ఆంధ్రజ్యోతి



సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.6। కనిష్ఠం 23.5

కామారెడ్డి
జిల్లా వార్తలు

5

మంగళవారం 13 ఆగస్టు 2024

భిక్కనూరులో అమ్మఒడి కార్యక్రమం


భిక్కనూరు, ఆగస్టు12: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది గర్భిణీలకు వైద్యాధికారిణి వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం రక్త పరీక్షలు చేశారు. అనంతరం వైద్యాధికారిణీ మాట్లాడుతూ పోషకాహార విలువలు, గర్భాధారణ సమయంలో వచ్చే సామాన్య సమస్యలకు పరిష్కారాలు, రక్తహీనతపై వారికి అవగాహన కల్పించారు. రక్తహీనత ఉన్న గర్భిణీలకు ఐరన్ శుక్రోజ్ ఇంజక్షన్‌చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణ, పీహెచ్ఎన్ రాణీ, హెల్త్ సూపర్‌వైజర్లు సువర్ణ, రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

- విజృంభిస్తున్న విషజ్వరాలు
- భారీగా డెంగ్యూ కేసుల నమోదు
- అధికారికంగా 15కు పైగానే డెంగ్యూ కేసులు
- అనధికారికంగా 50కిపైగానే ఉంటాయంటున్న వైద్యులు
- ఆసుపత్రులకు క్యూకడుతున్న జ్వర పీడితులు
- నిల్వ నీటిలో దోమలు, ఈగల స్వైరవిహారం
- డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు
- అప్రమత్తం అవుతున్న వైద్య, ఆరోగ్య శాఖ
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యఆరోగ్యశాఖ

జ్వరం భయం!



కామారెడ్డి, ఆగస్టు12 (ఆంధ్రజ్యోతి): జిల్లాను జ్వరాలు భయపెట్టిస్తున్నాయి. ప్రజలు విషజ్వరాల భారీన పడుతూ ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వర్షకాలం కావడంతో పారిశుధ్య నిర్వహణలోపంతో దోమలు విజృంభిస్తున్నాయి. విషజ్వరాలు ప్రబలి పల్లె,పట్నం అని తేడా లేకుండా జనం మంచాన పడుతున్నారు. ప్రధానంగా డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా లాంటి విషజ్వరాల భారిన పడుతూ రోజు రోజుకు బాధితులు పెరుగుతున్నారు. జిల్లాలో అధికారికంగా 15కు పైగా డెంగ్యు కేసులు నమోదుకాగా అనధికారికంగా మరో 50కి పైగా ఉంటాయని వైద్యవర్గాలు చెబుతున్నాయి. విషజ్వరాలు విజృంభిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు విషజ్వరాలపై వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తం అయింది. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పారిశుధ్య కార్యక్రమాలు సైతం మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీలలో చేపడుతున్నారు.



జ్వరాల బారిన పడి చికిత్స పొందుతున్న రోగులు

● విజృంభిస్తున్న వ్యాధికారక క్రిములు

జిల్లాలో మోస్తారుగా వర్షాలు పడుతుండడంతో పలు చోట్ల గుంతలు, ఖాళీ ప్రదేశాలలో నీరునిలిచి దోమలు, ఈగలకు నిలయాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే కీటకజనిత వ్యాధులతో పాటు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటివి వ్యాపించే ప్రమాదం ఉందని వైద్యఆరోగ్యశాఖధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా మారుమూల గ్రా మాలు, మురికివాడల్లో పారిశుధ్య పనులు లోపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లోనూ సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ పేర్కొంటుంది. జిల్లా వైద్యఆరోగ్యశాఖ సైతం సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తం అవుతుంది. జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.

● వణికిస్తున్న డెంగ్యూ

జిల్లా ప్రజలను డెంగ్యు వణికిస్తోంది. వర్షకాలం సీజన్‌లో పారిశుధ్య పనులు లోపించడం దోమలు, స్వైరవిహారం చేయడంతో వాటి భారిన పడుతున్నారు. రోజురోజుకు డెంగ్యూ కేసులు పదుల సంఖ్యలలోనే నమోదైనట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా వైద్యఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం 15కుపైగానే కేసులు నమోదైనట్లు వైద్యఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. కాని అనధికారికంగా ప్రైవేట్ ఆసుపత్రులలోపదులసంఖ్యలోనే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి కేసులు నమోదవుతున్నాయి. అనధికారికంగా 50కిపైగానే డెంగ్యూకేసులు ఉన్నట్లు వైద్యఆరోగ్యశాఖ వర్గాలు చెబుతున్నాయి. గతంలో జిల్లాలో డెంగ్యూ కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. వర్షాలు కురువడం, పారిశుధ్య సమస్య తలెత్తుతుండడంతో డెంగ్యూ భారిన ప్రజలు పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూనే కాకుండా టైఫాయిడ్, మలేరియా, డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బంది సూచిస్తున్నారు.

● వ్యాధులు, లక్షణాలు.. వాటి చికిత్స

మలేరియా: మలేరియాను కలుగజేసే జీవి ప్లాస్మోడియం ప్రాణాంతకమైన అనాఫిలాస్ దోమ దీనికి కారణం. ఈ వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమకాటుకు గురైన వ్యక్తిలో దాదాపు 10-15 రోజుల్లో మలేరియా లక్షణాలు బయటపడతాయి. చలితో కూడిన తీవ్రమైన జ్వరం, వణుకు, వాంతులు, తలనొప్పి అధికంగా ఉండి రాత్రివేళల్లో జ్వరం ఎక్కువగా వస్తుంది. ప్లాస్మోడియం వైవాక్స్ చికిత్స సాధారణంగా క్లోరోఫిన్ మందునే వాడుతారు. ఆ తర్వాత రెండు వారాలపాటు ప్రమోక్విన్ అనే మందునుఇస్తారు. కొందరికి క్లోరిఫిన్ మందు పనిచేయకపోతే రెండు మూడు రకాల కాంబినేషన్లలో మందు వాడాలి.

డెంగీ: ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలలో ఈ వ్యాధి బారిన ఎక్కువ పడుతుంటారని వైద్యులు పేర్కొంటున్నారు. డెంగీ జ్వరం వచిందంటే సకాలంలో చికిత్స తీసుకుంటే ప్రాణాలకు ముప్పు ఉండదని, వ్యాధికి ఆర్బోవైరస్ జాతికి చెందిన అతి సూక్ష్మమైన వైరస్ కారణం. ఈ వైరస్ ఈజిప్టిఎడిస్ జాతికి చెందిన టైగర్ దోమగా పిలువబడే దోమద్వారా రోగగ్రస్తుల నుంచి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుంది. ఏడిస్ దోమలు పగటిపూటనే మనుషులను కుడుతాయి. కుట్టిన 5-10 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడతాయి. ఆకస్మీకంగా తీవ్రమైన జ్వరం రావడంతోపాటు టెంపరేచర్ ఎక్కువగా ఉండి విపరీతమైన తలనొప్పితోపాటు కంటిలోపల నొప్పి వచ్చి కదలికలు తగ్గుతాయి. కీళ్ల,కండరాల నొప్పులుంటాయి. రక్తపరీక్షలో తెల్ల రక్తకణాలు తగ్గిపోతాయి.యంటీ డెంగీ, యాంటీ బాడిలతో రోగనిర్ధారణ చేయవచ్చు. అయితే వ్యాధి ప్రారంభదశలో ఇవి కనిపించకపోవచ్చు. డెంగీ వ్యాధికి ప్రత్యేకంగా మందులు లేవు కాబట్టి పరీక్ష పద్దతిలో చికిత్స విధానం ఉంటుంది. రోగులకు నోటి ద్వారా, రక్తనాళాల ద్వారా ద్రవాలను పంపించుకుంటూ మధ్యలో ప్లేట్‌లేట్స్ ఎక్కిస్తారు. ప్లేట్‌లేట్స్ సంఖ్య చాలవరకు పడిపోయినా లేదా రక్తస్రావం ఉన్నప్పుడు ఇచ్చే సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ లేక యాంటి ఆర్‌హెచ్‌డీ ఇంజక్షన్లు ఇచ్చి చికిత్స నిర్వహిస్తారు.

చికెన్‌గున్యా: చికెన్ గున్యా లాంటి వ్యాధిలో జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కూడా దోమకాటు ద్వారానే వస్తుంది. కాళ్లు, చేతుల్లో కీళ్లనొప్పులు అధికంగా వేదిస్తాయి. దోమకుట్టిన 3-7 రోజుల వ్యవధిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. మొదట తలనొప్పి తీవ్రంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కీళ్లవాపు కూడా వచ్చి జ్వరం తగ్గినా కాని కొన్ని వారాల నుంచి సంవత్సరం పాటు నొప్పులు ఉంటాయి. లక్షణాలను బట్టి వైద్యులు ఈ వ్యాధిని గుర్తిస్తారు. దీనికి ప్రత్యేక చికిత్స లేదు. కాబట్టి కొన్ని జ్వరాల మాదిరిగానే చికిత్స చేస్తారు. పూర్తిగా నయమయ్యేవరకు వైద్యుల పర్యవేక్షణలో తప్పనిసరిగా ఉండాలి

అతిసార: నీరు కలుషితమైతే అతిసార(డయేరియా) వ్యాధి వస్తుంది. రోటావైరస్ వల్ల వస్తుంది. విరేచనాలు ఎక్కువగా ఉంటాయి. వాటితో పాటు రక్తం కూడా పడితే డీసెంట్రీ అంటారు.

ఇది వివిధ రకాలైన బ్యాక్టీరియా, ప్రొటోజోవాల వల్ల వస్తుంది. రక్తంలో లవణాలు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించి నిర్ధారిస్తారు. చికిత్సలో భాగంగా మినరల్స్‌తో కూడిన నీటిని తాగాలి. తాగే స్థితిలో లేకుంటే సైలాన్ ద్వారా ఎక్కిస్తారు. అవసరమైన మాత్రలు వేసుకుంటూ తగినంత విశ్రాంతి తీసుకోవాలి

● గ్రామాల్లో వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న వైద్యఆరోగ్యశాఖ

వర్షకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులకు ముప్పుపొంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో వర్షకాలం మొదటినుంచి వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తం అవుతుంది. ప్రధానంగా మారుమూల గ్రామాలు, పారిశుధ్యం లోపించే ప్రాంతాలు, మురికివాడలపై దృష్టి కేంద్రికరించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ఎడతెరపు లేకుండా వర్షాలు కురుస్తున్నందున వైద్యఆరోగ్యశాఖ సైతం గ్రామాలలో పర్యటించి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. దీంతో పాటు ఇంటింటా ఫీవర్ సర్వేను చేపడుతున్నారు. జ్వరపీడితులను, ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్నవారిని గుర్తించి మందులు ఇవ్వడంతో పాటు పలు సూచనలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, ఏఎన్ఎంలు, నర్సులు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా వైద్యఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుంది. ఆసుపత్రులలో అన్ని రకాలమెడిసిన్‌లు ఉండేలా చూస్తున్నారు.

విచ్చలవిడిగా సిట్టింగులు!

- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు
- నివాస గృహాల మధ్యే యథేచ్ఛగా అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు


బెల్టుషాపు వద్ద బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందుబాబులు

ఎల్లారెడ్డి, ఆగస్టు 12: మద్యం షాపుల్లో ఏర్పాటు చేసిన పర్మిట్ రూమ్‌లు బార్లను తలపిస్తున్నాయి. నిబంధనలను గాలికి వదిలేసి పెద్ద రేకుల షెడ్లు వేసి బెంచీలు, బల్లాలు వేసి యథేచ్ఛగా సిట్టింగ్‌లు నడిపిస్తున్నారు. ఆయా వైన్స్ షాపుల పక్కన వెనుకాల నివాస గృహాలు ఉన్నా కూడా పర్మిట్ రూమ్‌లను నడిపిస్తున్నారు. నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గది మాత్రమే పర్మిట్‌రూమ్‌లను నిర్వహించాల్సిన వైన్స్‌షాపుల యజమానులు పెద్ద ఎత్తున సిట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ప్రభుత్వం విధించే టార్గెట్‌ల మేరకు మద్యం అమ్మకాలపైనే దృష్టిసారిస్తున్నారు. చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పర్మిట్ రూమ్‌లో ఎలాంటి బెంచీలు గాని బల్లాలు గాని వేయకుండా నిర్వహించాల్సి ఉంటుంది. కేవలం గ్లాసులు మందు, సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలు వేయాలి. కానీ ఒక్కో వైన్‌షాప్ యజమాని పెద్ద షెడ్లను ఏర్పాటు చేసి సిట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసు శాఖ అధికారులకు నెలనెలా మామూళ్ళు ముట్ట చెబుతూ బార్లను తలపించేలా పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం అయిందంటే చాలా వైన్స్‌షాప్‌ల పర్మిట్ రూమ్‌లు బార్లను తలపిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు నడుస్తుండగా 8 వరకు బార్లు ఉన్నాయి. వైన్ షాప్ పర్మిట్ రూమ్‌లో నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్‌లు నిర్వహిస్తూ బార్ల గిరాకీని దెబ్బ తీస్తున్నారు. ప్రతి వైన్ షాప్‌నకు ఒక పర్మిట్ రూమ్ తప్పనిసరి. ఇందుకోసం ఏడాదికి రెండు లక్షల రూపాయలు చెల్లిస్తున్నారు. జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి పట్టణాలలో బార్లు ఉన్నాయి. మండల పరిధిలో బార్లు లేవు.

● ప్రజలకు ఇబ్బందులు

పట్టణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులపైన ఉండే పలు వైన్ షాపులు గల్లీలో ఉండే కొన్ని షాపుల్లో విచ్చలవిడిగా సిట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. మండలాలు కొన్ని పట్టణాల్లో ఉన్న వైన్‌షాపుల్లో పర్మిట్ రూమ్‌లను బార్లవలే నిర్వహిస్తున్నారు. మద్యం ప్రియులకు కావాల్సిన తినుబండారాలు, వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ గ్లాసులు ఏర్పాటుచేసి సిట్టింగ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సిట్టింగ్ల వల్ల మద్యం ప్రియులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు.

పెద్దఎత్తున సిట్టింగ్‌లు నిర్వహిస్తుండగా అక్కడ అక్కడ గొడవలు కూడా కొన్ని మండలాల్లో వైన్స్ పాపుల పక్కనే వెనుకాల నిర్వహించే పర్మిట్ రూమ్‌లకు అనుకుని నివాస గృహాలు ఉఆన్నయి. ఈ పర్మిట్ రూమ్‌ల్లో సిట్టింగ్‌లను నిర్వహించడంతో ఆయా గృహాల్లో నివసించే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆదాయమే లక్ష్యంగా వైన్ షాపులకు టార్గెట్‌లు విధిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలను పాటిస్తున్నారా లేదా అనే విషయంపై తనిఖీలు చేయడం లేదు. వైన్ షాపుల యజమానులు ప్రతినెలా ఇచ్చే మామూళ్లు తీసుకుని అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొన్నిచోట్ల వైన్‌షాప్‌లో యజమానులు సమయపాలన పాటించడంలేదు. ఇప్పటికైనా జిల్లాఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి వైన్‌షాపుల్లో పర్మిట్‌రూమ్‌లను తనిఖీచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నివాసగృహాల పక్కన నిర్వహిస్తున్న పర్మిట్ రూమ్‌లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

● గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు

గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో గ్రామంలో 2 నుంచి 3వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మందుబాబులు మద్యం తాగి గ్రామాల్లో రెచ్చిపోతున్నారని బెల్టు షాపుల వల్ల పేద కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని మద్యానికి బానిసై గ్రామాల్లో గొడవలకు దారితీస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైన ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలలో బెల్టు షాపులను అరికట్టాలని కోరుతున్నారు.

15 నుంచి పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

● నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న డీఈఈ వెంకటేశ్వర్లు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 12: ప్రస్తుత ఖరీఫ్ పంట సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని ఆగస్టు 15 నుంచి విడుదల చేయనున్నట్లు ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టు నీటి విడుదల విషయమై సోమవారం నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆ యకట్టు రైతులతో, నాయకులతో డీఈఈ వెంకటేశ్వర్లు త్రైబందీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 16 అడుగుల నీరు నిలువ ఉందని అధికారి రైతులకు తెలిపారు. ఖరీఫ్ పంటల సాగు కోసం రైతులతో, ప్రజాప్రతినిధుతో చర్చించారు. అందరి అభిప్రాయం మేరకు పంటల సాగుకోసం ఆగస్టు 15 నాడు మధ్యాహ్నం పోచారం ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడానికి నిర్ణయించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిలువల వల్ల నాలుగు విడతలుగా నీటిని విడుదల చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు. 15 రోజులు నీటిని విడుదల చేసి, 10రోజులు నీటివిడుదలను నిలిపి వేస్తామని ఇలా నాలుగు విడతలుగా నీటిని అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టు చివరి గ్రామమైన ఆజామాబాద్ గ్రామం వరకు నీటిని అందిస్తామని ఆయ న తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటిని దుర్వినియోగం చేయొద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ రాజ్‌దాస్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోతే శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్య దర్శులు, వివిధ గ్రామాల రైతులు తది తరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కేటాయింపులో
అవకతవకలకు పాల్పడితే సహించం

● ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, ఆగస్టు12: కామారెడ్డి నియోజకవర్గంలో భర్తీ చేస్తున్న రేషన్‌డీలర్ల కేటాయింపులో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం కా మారెడ్డి పట్టణ కార్యవర్గసమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 25 రేషన్ దుకాణాలలో ఒక రేషన్‌షాపు డీలర్ నియామకంలో కూడా అవకతవకలకు చోటులేకుండా చూడాలని తెలిపారు. దరఖాస్తు చేసుకుని రాతపరీక్ష, మౌఖిక పరీక్షలో అర్హత సాధించిన వారికి మాత్రమే రేషన్‌షాపు కేటాయింపు ఉంటుందని తెలిపారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రతీ బీజేపీ కార్యకర్త ముందుకు రావాలన్నారు. ఒక ఎమ్మెల్యే గెలిస్తే సరిపోదని తనతోపాటు కౌన్సిలర్, సర్పంచ్ వంటిస్థానిక నాయకులు కూడా బీజేపీ వారు గెలిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటి బీజేపీ కైవసం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగా బైక్ ర్యాలీని జిల్లా అధ్యక్షురాలు అరుణతారతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బీజేపీ కార్యాలయం నుంచి సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్, నిజాంసాగర్ రోడ్డుల మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. కొత్త బస్టాండ్ వద్ద సామూహిక జాతీయగీతం ఆలపించి ముగించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లాఉపాధ్యక్షుడు విపుల్, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ శ్రీకాంత్, నరేందర్, నాయకులు అనిత, వేణు, వెంకటచారి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవ
వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

● కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 12: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు వీఐపీలు, ప్రజాప్రతినిధులు,అధికారులు,విద్యార్థుల,మీడియా ప్రతినిధులు కూర్చోవడానికి కావాల్సిన ఫర్నీచర్‌ను సమకుర్చాలని అన్నారు. సౌండ్‌సిస్టం, షామియానాలు, తాగునీరు, పరేడ్‌గ్రౌండ్ ముస్తాబు, శకటాలు, స్టాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు, అగ్నిమాపక, అటవీ, వైద్యఆరోగ్య, వ్యవసాయ, రోడ్డురవాణాశాఖలో ఆధ్వర్యంలో శకటాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఓ రాజారాం, డీఆర్‌డీఓ సురేందర్, జడ్పీ సీఈవో చందర్‌నాయక్, డీపీఓ శ్రీనివాస్‌రావు, జిల్లా వ్యవసాయాధి కారిని భాగ్య లక్ష్మీ, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, ఠానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారు ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలంలో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటకు మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 21-08-2024, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 1-10-85, 1 వ అంతస్తు, దేవి లాడ్జ్ X రోడ్, నిఖిల్‌సాయి హోటల్ ఎదురుగా నిజామాబాద్ -III


Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
TBDHAPJ2402260001	PANUGANTI SAILU	NIZBRPJ2402120003	RANGANAVENI SANTHOSI KUMARI
NIZBRPJ2402030001	SAGAR CHINTHAM	NIZBRPJ2403010001	MEKALA RAVISHANKAR
NIZA2PJ2402070005	BIJILI PADMA	NIZBRPJ2402170004	KULAKARNI SAITEJA
KMRD2PJ2402080004	BANGARU RAGHU	NIZBRPJ2402210004	RANGANAVENI SAI PRIYA
NIZBRPJ2402080002	SUNKUCH RAJESH	KMRD2PJ2402240003	MANOHAR GUMASTHA
NIZBRPJ2402100001	SAI PRIYA RANGANAVENI	BODHNPJ2402270007	METHRI SAINATH
NIZBRPJ2402120004	RAMACHARY KANNAPURAM	BODHNPJ2403010001	DINESH KANAGALA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ యం.అశోక్ కుమార్ సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.08.2024
స్థలం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం



మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళుకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

-: అర్హతలు :-

- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్/ ఫెయిల్, ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-
కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్ ప్రాంతాలలో

ఇంటర్వ్యూ తేది : 16-08-2024
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం
మంజీరా డిగ్రీ కాలేజ్ ఎదురుగా, ప్రియా డిలక్స్‌రోడ్, కామారెడ్డి
సెల్: 90322 16482, 99854 11454

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

నవీపేట, ఆగస్టు 12: మండలంలోని జన్నేపల్లి వాగు బ్రిడ్జి పై సోమవారం బైక్ అదుపు తప్పి కింద పడడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న బీపీఎం గంగారాంకు గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.నందిపేట మండలం నూత్‌పల్లి నుంచి జన్నేపల్లిలో విధులు నిర్వహించడానికి వస్తున్న గంగారాం జన్నేపల్లి వాగు బ్రిడ్జి రోడ్డుపై బైక్ అదుపుతప్పి కిందపడడంతో అతని కాళ్లు, చేతులకు గాయాలయ్యాయని వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జన్నేపల్లివాగు బ్రిడ్జి రోడ్డుపై ఒకేవైపు సీసీ వేయగా మరో వైపు వేయకపోవడంతో ఒకే మార్గంలో ఇరువైపు నుంచి వాహనాలు రావడంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సోమవారం ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురించిన విషయం విదితమే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జన్నేపల్లి వాగు బ్రిడ్జి రోడ్డుపై రెండో వైపున సైతం సీసీ రోడ్డును వేయాలని స్థానికులు కోరుతున్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

రుద్రూరు, ఆగస్టు 12: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితురాలికి సోమవారం రుద్రూరు పోలీస్‌స్టేషన్‌లో అందజేశామని ఎస్ఐ అప్పారావు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందజేస్తున్నామని తెలిపారు. ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడిన పోగొట్టు కున్న వెంటనే దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ అప్పారావు పేర్కొన్నారు.

కోటగిరి ఎంపీడీవోగా చందర్ బాధ్యతల స్వీకరణ

కోటగిరి, ఆగస్టు 12: కోటగిరి ఎంపీడీవోగా చందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీవోగా ఉన్న చందర్‌కు ఎంపీడీవో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన మనోహర్ రెడ్డి పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఎంపీవోకు పూర్తి స్థాయి ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ఎంపీడీవో మనోహర్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో గంగారాం, పంచాయతీ కార్యదర్శి ముజాఫర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరించకుంటే చర్యలు తప్పవు

సుభాష్‌నగర్, ఆగస్టు 12: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల చర్యలు తప్పవని నగర పాలక సంస్థ కమిషనర్ మందమకరంద్ సిబ్బందిని హెచ్చరించారు. నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది తమ ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వర్తించాలని నగర ప్రజలు ఎవరైనా తమ పనుల నిమిత్తం వస్తే వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. డివిజన్ స్థాయిలో సమస్యలపైన ఆ డివిజన్‌కు సంబంధించిన అధికారులు దృష్టిసారించి సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. ఈసమీక్ష సమావేశం మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగింది. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు రక్త పరీక్షలు

భిక్కనూరు, ఆగస్టు 12: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పోషకాహార విలువలు, గర్భాధారణ సమయంలో వచ్చే సామాన్య సమస్యలకు పరిష్కారాలు, రక్తహీనతపై వైద్యులు అవగాహన కల్పించారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ శుక్రోజ్ ఇంజక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమణ, పీహెచ్ఎన్ రాణీ, హెల్త్‌సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చిన్నమొత్తాల పొదుపుపై అవగాహన

రాజంపేట, ఆగస్టు 12: మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో తపాల ఇన్‌స్పెక్టర్ సుజిత్‌కుమార్ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఇంటింటికి తిరిగి తపాలశాఖ స్కీమ్స్ ప్రజలకు వివరించినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆఫీస్‌వద్ద సమావేశం నిర్వహించి సేవింగ్స్ ఖాతాలు, ఇన్స్‌రెన్స్ స్కీమ్‌లు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించి, ప్రజలందరూ చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు సుకన్య సమృద్ధి, పీఎఫ్‌ల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో రాజంపేట ఎస్‌పీఎం బీక్షపతి, ఎంఓ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి

సదాశివనగర్, ఆగస్టు 12:ప్రతి ఇంటిలో త్రివర్ణపతాకాన్ని ఎగరవేయాలని విద్యాశాఖాధికారి యూసఫ్ అన్నారు. సోమవారం ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ప్రతిజ్ఞను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశం పట్ల జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని కలిగి ఉండి దేశసేవలో ముందుం డాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యూర్ ఆఫ్ ఇండియాన్ స్టాండర్డ్ ఇంచార్జ్ కృష్ణాకర్‌రావు, ఉపాధ్యాయులు జీవలత, నరేందర్, దయానంద్, జైపాల్‌రెడ్డిస్వామి, రాజు,శ్రీనివాస్, చిన్నయ్య,అన్వర్‌లు పాల్గొన్నారు.


Fun Bath Starts from AUG 15th
సాయంత్రం నుండి షోస్ విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | స్పైమాల్ - సనత్‌నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | పివిఆర్ - ఎర్రమంజిల్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | పివిఆర్ - మూసారాంబాగ్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నార్సింగి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఎం.పి మాల్ - కాచిగూడ | అట్రియమ్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ | ఏషియన్ మీనాక్షి - ఎ.ఎస్.రావు నగర్
జివిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్2 నోవా - మల్లాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
వెక్టెస్ సత్య - కూకట్‌పల్లి | శ్రీరాములు శివాని - దిల్‌సుఖ్‌నగర్ | వీవోలీ - సికింద్రాబాద్ | షా షిపాలీ - చింతల్
కోతికో మాల్ - కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | జిఎస్ఆర్ మాల్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | పిటీ ప్లానెట్ - కొంపల్లి | వెంకటరమణాశ్రీ - కాచిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఆర్.కె. - బంజారాహిల్స్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఏషియన్ రాధిక - కాప్రా | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట | ఏంక్టెస్ట్ మాల్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
గలేరియా - పంజాగుట్ట | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | GEETHA FILM DISTRIBUTERS

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల
Paid Premier Shows on 14/8/2024 at 7.05pm (Booking Open Shortly)



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎ.ఎం.బి - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం
జగదాంబ - ఘట్‌కేసర్ | తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | ఈశ్వర్ - అత్తాపూర్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | పెద్దేష్‌వెంకన్నసిన్ - భైరతాబాద్ | శివశక్తి 70 - కాప్రా | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
వెంకటరమణసద్మావతి - కాచిగూడ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్ | సరస్వతి 70 ఎ/సి - అల్వాల్ | శ్రీరాములు కాంప్లెక్స్ - అంబర్‌పేట్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70 - సికింద్రాబాద్ | వెంకటరమణసద్మావతి - కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | స్వప్న 35 ఎ/సి - కాటెదాన్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
మైత్రి 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,6.00 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 7వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
GLOBAL CINEMAS RELEASE

పొతంగల్‌లో ఇసుక డంప్‌ల సీజ్



పొతంగల్‌లో ఇసుక డంప్‌లను సీజ్ చేస్తున్న ఆర్ఐ

కోటగిరి,ఆగస్టు12: పొతంగల్ మండల కేంద్రంలోని మంజీర బ్రిడ్జి అవతలి భాగంలో 18ట్రాక్టర్‌ల ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మంజీర బ్రిడ్జి అవతలి భాగంలో ఇసుకను అక్రమంగా డంప్ చేశారని సమాచారం రావడంతో ఆర్ఐ సాయిలు అక్కడికి చేరుకుని ఇసుక డంప్‌లను పరిశీలించి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక డంప్‌కు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తామని తహసీల్దార్ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేల దారవత్తు చెల్లించాలన్నారు. అక్రమంగా ఇసుక డంప్ చేసే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

వృద్ధురాలి బంగారు గొలుసు అపహరణ

ఖిల్లా, ఆగస్టు12: మాయమాటలతో వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలు సును గుర్తు తెలియని మహిళ అపహరణ ఘటన నగర శివారులోని రూరల్‌పోలీసు స్టేషన్ పరిధిలో గల విద్యుత్‌నగర్‌లో సోమవారం చోటు చేసుకుంది. విద్యుత్‌నగర్‌కు చెందిన సరోజదేవి అనే వృద్ధురాలు ఒంటరిగా ఉండడాన్ని గుర్తించిన ఓగుర్తు తెలియని మహిళ ఆమె ఇంటికి వచ్చి ఆమెను మాటల్లో దించి ఆమెమెడలో ఉన్న సుమారు తులంబంగారు గొలుసును ఎత్తు కెళ్లినట్లు రూరల్ ఎస్ఐ మహేష్ తెలిపారు. తర్వాత తేరుకున్న వృద్ధురాలు సమాచారాన్ని ఆమె కుటుంబసభ్యులకు అందించింది. వృద్ధురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

● వృద్ధులను ఒంటరిగా వదలరాదు : నిజామాబాద్ ఏసీపీ

కుటుంబ సభ్యులు దూరప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇండ్లలో ఒంటరిగా వృద్ధులను వదిలి వెళ్లరాదు. వెళ్లిన చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వాలి. కొత్త వారితో అప్రమత్తంగా వ్యవహరించాలి. కాలనీల్లో అనుమానస్పదంగా సంచరించే వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వృద్ధుల వద్ద విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు ఉంచకుండా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

● లక్షా 3వేల నగదు స్వాధీనం

ఖిల్లా, ఆగస్టు 12: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం మేఘన డెంటల్ కాలేజీ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి వారి వద్ద నుంచి రూ.లక్షా 3,810 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశాల మేరకు ఖచ్చితమైన సమాచారంతో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నామని తదుపరి విచారణకై రూరల్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

అపరిచిత లింకులు ఓపెన్ చేయరాదు

ఖిల్లా, ఆగస్టు12 :తమ సెల్‌ఫోన్ వాట్సాప్‌కు వచ్చే అపరిచిత లింకులను ఓపెన్ చేయరాదని నగర ఇన్‌స్పెక్టర్ నరహరి తెలిపారు. సోమవారం ఆయన చాంబర్‌లో వివరాలను వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హ్యాపీ ఇండిపెడెన్స్‌డే అంటూ మెసెజ్‌లు, ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా రివార్డు వచ్చిందని చెబుతుంటారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు పంపిన లింకులు పంపి వాటిని ఓపెన్ చేయాలని సూచిస్తారని తెలిపారు. అటువంటి లింకుల జోలికి వెళ్లరాదని సూచించారు. అవి ఓపెన్ చేయగానే తమ ఖాత నుంచి డబ్బులు మాయం అవుతాయని చెప్పారు. సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండేందుకు తమకు సంబంధం లేని లింకులను ఓపెన్ చేయరాదని తెలిపారు.తమకు పరిచయం లేని వ్యక్తుల నుంచి కొత్త కొత్త లింకులు వచ్చినచో వెంటనే పోలీసు శాఖకు తెలియ జేయాలని సూచించారు.





ఉపాధి లభించే కోర్సుల ద్వారా ఎంతో మేలు



వొకేషనల్ విద్యార్థులతో విద్యాసంస్థల డైరెక్టర్ మారయ్యగౌడ్

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 12: ఉపాధి లభించే కోర్సుల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అందువల్లే ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో నూతనంగా వృత్తివిద్యా కోర్సులను ప్రారంభించడం జరిగిందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ మారయ్యగౌడ్ అన్నారు. సోమవారం కళాశాలలో ఇన్నో వేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషనల్ ఆక్టివిటీ అనే అంశంపై ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సు చేస్తున్న విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీశైలం విచ్చేసి ప్రస్తుత వైద్య రంగంలో శిక్షణ పొందిన వారికి అనేక అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు శ్రద్ధతో కోర్సులను పూర్తి చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో తమ సేవలను అందించాలని ఉద్యోగాల కల్పనకు తమవంతు సహకారం ఉంటుందని తమ ఆసుపత్రిలో సైతం అవకాశం కల్పిస్తామన్నారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతి మాట్లాడుతూ పారామెడికల్ కోర్సులో చేరిన విద్యార్థులను అభినందించారు. సమాజంలో పారామెడికల్ సిబ్బందికి మంచి గుర్తింపు ఉందని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో శిక్షణ పొందాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆఫ్ ప్రాన్స్, స్టడీ మెటిరియల్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన హార్ట్, లంగ్స్, కిడ్నీ కమ్యూనిటీ హెల్త్, కంప్లీట్ బ్లండ్ పిక్చర్స్ మొదలైన మోడల్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంకు సంధ్య

● మొత్తం 18మంది సభ్యుల నియామకం చేసిన ప్రభుత్వం

నిజామాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీల నామినేటెడ్ పదవుల భర్తీ మొదలైంది. ఎమ్మెల్యేల సిఫారసు మేరకు ఈ పదవులను భర్తీ చేస్తున్నారు. బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు మొత్తం 18 మంది పాలకవర్గ సభ్యులను ప్రకటించారు. ఈమేరకు సహకార, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్‌రావు ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ పాలకవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి రెండేళ్లపాటు పదవుల్లో ఉంటారని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లాలోని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు 18మంది సభ్యులను ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి సిఫారసుల మేరకు ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. చైర్మన్ ఎంపికతో పాటు వైస్ చైర్మన్, 16మంది సభ్యులను ప్రకటించారు. ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఈ పదవులను ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్కెటింగ్‌శాఖలోని ఆయా సెక్షన్ల ప్రతిపాదిక ప్రకారం వీరిని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంకు సంధ్యను నియమించారు. కీలకమైన చైర్మన్ పోస్టును మహిళకు కట్టబెట్టారు. వైస్ చైర్మన్‌గా చీల శంకర్‌ను నియమించారు. పాలకవర్గం సభ్యులుగా కర్నె గంగారాం, కండెపు వెంకటేశ్వర్ రావు, నడిపోల్ల వసం త్ రెడ్డి, రమావత్ రవిదాస్, సంగపు భూమయ్య, బొబ్బిలి శ్రీనివాస్, చేపూరి గంగకిషోర్, నీరడి సాయన్న, బర్రోల్ల శ్రీనివాస్, సలీం బేగ్, ఆవుల బాలకృష్ణారెడ్డి, చీకోటి అంజయ్యలను సభ్యులుగా నియమించారు. వీరితోపాటు జైతాపూర్ సహకార సంఘం చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ బోధన్ అసిస్టెంట్ డైరెక్టర్, బోధన్ మున్సిపాలిటీ చైర్మన్లను కూడా మార్కెట్ కమిటీ సభ్యులుగా నియామకం చేశారు. జిల్లాలో 7వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా బోధన్ పాలకవర్గాన్ని నియమించారు.రాష్ట్రంలోనే అతి పెద్దదైన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ని, కోటగిరి, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మార్కెట్ కమిటీల పాలకవర్గాలను కూడా త్వరలోనే నియామకం చేయనున్నట్లు తెలుస్తుంది. వీటికి సంబంధించిన చైర్మన్లు, సభ్యులుగా ఎమ్మెల్యేలు ఇప్పటికే సిఫారసు చేశారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఎక్కువ మంది పోటీ పడుతుండడం వల్ల చర్చలు జరిపి నియామకం చేయనున్నట్లు తెలిసింది.

ముదిరాజ్‌లను బీసీఏలోకి మార్చాలి



డొంకేశ్వర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

డొంకేశ్వర్, ఆగస్టు12: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి వెంటనే మార్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మోత్కు శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం డొంకేశ్వర్ మండలం తహసీల్దార్ వెంకటరమణకు పలు డిమాండ్‌లతో మండల అధ్యక్షుడు రాజేశ్వర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చేందుకు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయగా బీసీ కమిషన్‌కు నివేదిక అందించాలని కోర్టు సూచించడం జరిగిందన్నారు. నివేదిక అందించడంతో జాప్యం జరగడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజ్‌లను బీసీడీ నుంచి ఏలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాని తగిన బడ్జెట్ కేటాయించలేదని అన్నారు. వెంటనే రూ.1000కోట్లతో నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో ముదిరాజ్‌లకు మత్స్యశాఖ సొసైటీలో సభ్యత్వం ఇవ్వడంలేదని మండిపడ్డారు. 18ఏళ్లు నిండిన యువతకు సభ్యత్వాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార విభాగం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు టి.రాజేశ్వర్, మండల ప్రధానకార్యదర్శి దశరథ్, మండల కార్యవర్గ సభ్యులు మద్దుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల ర్యాలీ



భీమ్‌గల్‌లో ర్యాలీగా వెళ్తున్న మాలలు

వేల్పూర్, ఆగస్టు12: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భీమ్‌గల్ పట్టణంలో మాలలు ర్యాలీ నిర్వహించారు అనంతరం. జేబీఆర్ ఫంక్షన్ హాల్‌లో మాలల సంక్షేమ ఐక్య వేదిక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండలాల, గ్రామాల నుంచి మాలలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే రోజుల్లో మాల జాతి అభివృద్ధి కోసం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం కంకణం కట్టుకొని ముందుకు సాగాలని సమావేశంలో తీర్మానం చేశారు. అంతకు ముందు భీమ్‌గల్ బస్టాండ్ నుంచి మాలలు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయన్నారు. ఎస్సీవర్గీకరణ అంశం ఉపసంహరించుకోకుంటే కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. మాలలందరిని ఐక్య చేసి హైదరాబాద్‌లో త్వరలో పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు మాలలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గంలోని మండలాల్లోని గ్రామాలకు చెందిన మాలలు హాజరయ్యారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయాలి



మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

బోదన్‌రూరల్,ఆగస్టు12: సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయాలని, ఆలోపు కనీస వేతనం అమలు చేయాలని, రూ.10లక్షల బీమా, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10లక్షల ప్రయోజనం కల్పించాలని బోధన్ సమగ్రశిక్ష మండల అధ్యక్షుడు బాబు అన్నారు. సోమవారం బోధన్ ఎంఈవో కార్యాలయం ఎదుట గతంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ, నిస్పృహలకు లోనై గుండె పోటుతో గత 15సంవత్సరాల నుంచి సుమారు 200మందికి పైగా మరణించారని పేర్కొన్నారు. మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుసుఫ్ అలీ, మండల ఇన్‌ఫర్మేషన్ సిస్టం నగేష్, మానస, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని విద్యవనరుల కేంద్రంలో గతంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సోమవారం నాడు ఘన నివాళులు అర్పించారు. మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నవీన్, సాయిరాం, శ్రావణ్, పరిమళ, ప్రేమ స్వరూప, వినిత, సురేష్, రాము, మధుశేఖర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సోమవారం స్థానిక కస్తూర్బా గిరిజన బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏ సి అధ్యక్షుడు ప్రవీన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగామ ణి, ఎమ్మార్సీసిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనంతో పాటు పని తీవ్రత పెరగడం వల్ల కుటుంబ భారం మోయలేక నిరాశ కు గురి అయి ప్రతి నెల ఇద్దరు ఉద్యోగులు మరిణిస్తున్నారని ప్రభుత్వం మరణించిన ఉద్యోగుల స్థానంలో వేతనలు పెంచి వారి కుటుంబాలను ఆదు కోవాలని ప్లకార్డులతో , నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా ఉద్యోగ విరమణ చేసిన వారికి 10లక్షల అంద జేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీర్పీలు, సమాగ్ర శిక్షణ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 12: ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ వద్దగల కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జెండాను రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ సంఘం స్వతంత్ర ఉద్యమ సమయంలో ఏర్పడిందని విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు.కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై స్పందించాలని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుశాల్, శివాజీ, సుమన్, సాయి, విఠల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దులగుట్టపై ఘనంగా పల్లకీ సేవ

పెర్కిట్, ఆగస్టు12: ఆర్మూర్ పట్టణంలోని సిద్దులగుట్ట సోమవారం శ్రావణమాసం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. శివాలయంలో పంచామృతలతో అభిషేకాలు చేశారు. రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, ఏకశిల స్తంభం వద్ద గల హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, కోడిగెల మలయ్య, బోండ్ల ఆనంద్, బట్టు శంకర్, శ్రీనివాస్, ప్రశాంత్‌గౌడ్, కొంతం సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు12: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళ వారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమిషనర్ రాజులు తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, వివిధ అధికారులు హాజరుకావాలని వారు సూచించారు.

నేడు ఉపాధిహామీ పనులపై ప్రజా వేదిక

రుద్రూరు, ఆగస్టు 12: రుద్రూరు మండల సమీకృత భవనంలో నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలకు ఉపాధిహామీ పథకం పనులపై మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సురేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు కావాలన్నారు. ఈ ప్రజా వేదికకు సకాలంలో అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

హిందువులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనాలి

పెద్దబజార్, ఆగస్టు 12: బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నగరంలో ఉన్న హిందువులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వివిధ సంఘాల నాయకులతో సమావేశమై బంగ్లాదేశ్ సంఘటనపై స్పందిస్తూ బంగ్లాదేశ్‌లోని హిందూ ఆడబిడ్డలపై, దేవాలయాలపైన జరుగుతున్న మారనఖాండకు నిరసనగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 13న సాయంత్రం 6గంటలకు నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

గడ్డం రాజారెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



గడ్డం రాజారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బోధన్ ఎమ్మెల్యే

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు12: ఇటీవల మృతి చెందిన లాలన ఆశ్రమ వ్యవస్థాపకుడు గడ్డం రాజారెడ్డి కుటుంబసభ్యులను సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఆర్మూర్ మాజీఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మలు పరామర్శించారు. రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గడ్డంరాజారెడ్డి సేవ కార్యక్రమాలు మరువలేనివన్నారు. ఆయన వెంట ఉర్దూ అకాడమికి ఛైర్మన్ తాహెర్ బిన్‌హందాన్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, నిజాంసాగర్ ప్రాజెక్టు మాజీచైర్మన్ యాల్ల సాయిరెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ లావణ్యశ్రీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుగుడు ఇస్సాపల్లి జీవన్, అంకాపూర్ మాజీసర్పంచ్ కిశోర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ ఉమన్న, మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్మల్ టూ నందిపేట బస్ ప్రారంభం



వెల్మల్‌లో బస్‌ను ప్రారంభిస్తున్న వీడీసీ సభ్యులు

నందిపేట, ఆగష్టు12: నందిపేట మండలంలోని వెల్మల్ గ్రామంలో సోమవారం ఆర్‌టీసీ బస్‌ను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆర్మూర్ నుంచి వయా వెల్మల్ మీదుగా నందిపేట వరకు సుమారు మూడు ట్రిప్పులు బస్ సౌకర్యం ప్రయాణీకులకు కలుగనుంది. ఇటీవల గ్రామస్తులు ఆర్‌టీసీ అధికారులను కలిసి విన్నవించారు. స్పందించిన అధికారులు ఆర్మూర్ డిపోకు చెందిన బస్‌ను వేశారు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు పూజా కార్యక్రమాన్ని కొనసాగించి బస్ ట్రిప్పును ప్రారంభించారు. వెల్మల్ నుంచి ఉదయం 9గంటలకు, మధ్యాహ్నం 1.30, సాయంత్రం 5.45 గంటలకు ఉంటుందని అలాగే నందిపేట నుంచి ఉదయం 9.45, మధ్యాహ్నం 2.15, సాయంత్రం 6.30 గంటలకు ఉంటుందని ఆర్‌టీసీ ఆర్మూర్ డిపో అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్సాపల్లి నరేందర్, ముప్పెడ నారాయణ, గంగాధర్ మల్లేష్, ఉద్గిరి రవి, అల్లెం భూమేష్, ఆర్‌టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

జీసీడీవోగా భాగ్యలక్ష్మి

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 12: సమగ్ర శిక్ష అభియాన్ జీసీడీవోగా జడ్పీహెచ్ఎస్ ఇందల్వాయి గెజిటెడ్ హెచ్ఎం కె.భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడేళ్ల పూర్తైన జీసీడీవోలను తొలగించి వారి సొంత స్కూళ్లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. గత నెల రోజులుగా జీసీడీవో పోస్టు ఖాళీగా ఉండగా గతంలో నిర్వహించిన జీసీడీవో పరీక్షలో మొదటి స్థానం పొందిన భాగ్యలక్ష్మిని జీసీడీవోగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్ల పాటు వీరు ఈ పదవిలో ఉండనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాలకు కోఆర్డినేటర్లను నియమించారు. అందులో భాగంగా నిజామాబాద్‌కు జీసీడీవోగా భాగ్యలక్ష్మిని నియమించారు.

నేడు రుద్రూరు మండల బంద్‌కు పిలుపు

రుద్రూరు,ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగు తున్న దాడులను నిరసిస్తూ నేడు (మంగళవారం) రుద్రూరు మండల బంద్‌కు హిందూ ఐక్య వేదిక పిలుపునిచ్చింది. రుద్రూరు మండలంలో అన్ని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటల్స్ షాపింగ్ మాల్స్ శాంతియుతంగా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు.

నేడు మోర్తాడ్ బంద్

మోర్తాడ్: ఈనెల 13న మోర్తాడ్ బంద్ నిర్వహిస్తున్నామని విశ్వహిందు పరిషత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా మోర్తాడ్ బంద్ సంపూర్ణంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. మంగళవారం స్వచ్ఛందంగా అన్ని వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్లు శాంతియుతంగా బంద్ పాటించాలని విశ్వహిందు పరిషత్ కోరింది.

రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లలో ఆయిల్ చోరీ

నవీపేట,ఆగస్టు12: మండలంలోని నవీపేట, నాగేపూర్ శివారులలో ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల ఆయిల్‌ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని ట్రాన్స్‌కో ఏడీఈ సుహాసిని తెలిపారు. నవీపేట శివారులోని 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటునాగేపూర్ శివారులోని 40కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసంచేసి దొంగలు ఆయిల్‌ను ఎత్తుకెళ్లారని ఆమె వివరించారు.ఈవిషయంపై నవీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమెఅన్నారు.

అంతర్జాతీయ యువజన దినోత్సవం

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు12: పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించగా రన్నర్‌గా శ్రీరాంనగర్ క్లబ్ విన్నర్‌గా యంగ్‌స్టార్ క్లబ్‌లు గెలుపొందగా వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, చాటర్‌మెంబర్ ప్రీమియర్ గంగారెడ్డి, సభ్యులు అంబల్ల తిరుపతి, శశిధర్‌రెడ్డి, జ్ఞానీచావ్లా, బైరి శ్రీధర్, విజయానంద్, హన్మాండ్లు, లక్ష్మణ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జ్వరాల సర్వే

ఆర్మూర్‌టౌన్ , ఆగస్టు12: పట్టణంలోని రాజారాంనగర్‌లో యుపీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా తిరుగుతూ జ్వరాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్ సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని దోమల నిల్వ ఉండకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, విషజ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరాలు ఎక్కువ రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వేనిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి సాయి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చెట్ల నరికివేత

నవీపేట,ఆగస్టు12: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పలు చెట్లను సోమవారం విద్యుత్ సిబ్బంది నరికివేశారని స్థానికులు తెలిపారు. 10సంవత్సరాల క్రితం హరితహారంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో పెద్దఎత్తున మొక్కలు నాటగా ప్రస్తుతం అవి చెట్లుగా మారాయని వారు పేర్కొన్నారు. విద్యుత్ వైర్లకు తగులుతున్నాయనే నెపంతో చెట్ల కింది భాగంలో నరికి వేయడం శోచనీయమని వారు పేర్కొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

జక్రాన్‌పల్లి, ఆగస్టు12: మండలంలోని చింతలూర్ గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను కొలిప్యాక్ సింగిల్ చైర్మన్ నాగుల శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్‌లు కలిసి అందజేశారు. దాత ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న రఘు ఉత్తమ విద్యార్థులకు క్రీడా దుస్తులను కొనుగోలు చేసి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు

• ఇందిరమ్మ పథకంలో 3,500 ఇళ్లు మంజూరు : ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బీర్కూర్, ఆగస్టు12: అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు కట్టించేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇళ్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో ఒక్కో ఇంటికి ప్రభుత్వం రూ.5లక్షలు అందిస్తుందని, నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో ఆ డబ్బులు జమ చేస్తారని తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే పోచారం, రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి వచ్చి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ప్రాథమిక పాఠశాలలో 20లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను, 9 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే, ఆగ్రో ఛైర్మన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి కోసం రెండు కోట్లు మంజూరు చేశారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, తెల్లరేషన్ కార్డుల మంజూరుపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల పెండింగ్ బిల్లులను త్వరలోనే అందిస్తామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీళ్ళు తక్కువగా ఉన్నాయని, ఎలాగైనా ఆయకట్టు కింద ఉన్న పంటలను బతికిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పీరయ్య, శశికాంత్, కాశీరాం, శంకర్, రఘు ఉన్నారు.



కిష్టాపూర్‌లో అంగన్‌వాడీ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



లబ్ధిదారులకు బోరుమోటారు అందజేస్తున్న ఎమ్మెల్యే

దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

• ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్

పిట్లం, ఆగస్టు12: దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటోందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. సోమవారం పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మేజూరైన బోరు మోటార్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పిట్లం గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు ప్రభుత్వం బోరు మోటార్లను మంజూరు అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు బోరుమోటార్లు బోరుబావులలో దించి పంటలను సాగుచేసి అభివృది చెందాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఎంపీడీవో కమలాకర్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, మండల అధ్యక్షుడు హన్మండ్లు, తదితరులున్నారు.

మద్నూర్: కాంగ్రెస్ పార్టీలో ఇదివరకు నామినేషన్ పద్ధతిలో చేసే నియామకాలకు రాహుల్‌గాంధీ స్వస్తిపలికి ఎన్నికల ద్వారానే సమర్థులకు అవకాశం ఇవ్వాలని విధానాన్ని తెచ్చారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అభ్యర్థులు పోటీచేస్తున్న వారితో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలోని పదవులకు డిమాండ్ పెరిగిందని, అందులో ప్రధానమైనది అత్యంత కీలకమైన విభాగం యువజన కాంగ్రెస్ పార్టీ తరపున ఏ కార్యక్రమం చేయాలన్న యువకులు ముందుకు రావాల్సి ఉంటుందని అటువంటి వారికోసమే పార్టీ ఎదురు చూస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో సమర్థులైన యువజన కాంగ్రెస్ నాయకుల కోసం పార్టీ ఎదురుచూస్తుందన్నారు. వారికే తన మద్దతు ఉంటుందని సూచించారు.

హిందూ సంఘాల బంద్ విజయవంతం



మానవహారం నిర్వహిస్తున్న హిందూసంఘాలు

బిచ్కుంద, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తు హిందూసంఘాలు ఇచ్చిన బిచ్కుంద బంద్ విజయవంతమైంది. సోమవారం మండల కేంద్రంలో బంద్ సందర్భంగా కిరాణ,ఇతర వ్యాపార సముదాయాలు మద్దతు ప్రకటించాయి.హిందూవులపై బంగ్లాదేశ్‌లో దాడిని నిరిస్తు బైక్ ర్యాలీ నిర్వహించి కోత్తబస్టాండ్‌లో మనవహారం నిర్వహించారు. హిందువుల జోలికి వస్తే సహించేది లేదని రూ.140కోట్ల భారతీయులు అందరం ఎదురుదాడిచేస్తే ఒకరు కూడా మిగలరని హెచ్చరించారు. కార్యక్రమంలో బజరంగ్‌దల్, ఏబీవీపీ, బీజేపీ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాన్సువాడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలకు నిరసనగా బాన్సువాడ మండలంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బంద్‌కు పిలుపునివ్వడంతో వ్యాపారస్తులు, విద్యా సంస్థల యాజమాన్యాలు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. పట్టణంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల తోపాటు పెట్రోల్ బంక్‌లు వివిధ వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా మూసి ఉంచి బంద్‌కు మద్దతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బాన్సువాడ సీఐ మున్నూరు కృష్ణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. హిందువులపై జరుగుతున్న అరాచకాలను వెంటనే అరికట్టాలని కేంద్ర పరభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు కోరారు.

'చరిత్రకు పురాతన కట్టడాలే సజీవ సాక్షాలు'

లింగంపేట, ఆగస్ట్12: చరిత్రకు పురాతన కట్టడాలే సజీవ సాక్షాలని, త్వరలోనే లింగంపేట మండల కేంద్రానికి పర్యాటక కేంద్రంగా గుర్తింపు వస్తుందని ఇన్ఫోసిస్ వైస్‌ఛైర్మన్ కల్పనారమేష్ అన్నారు. ఆమె సోమవారం లింగంపేట మంల కేంద్రంలోని పురాతన చారిత్రక ఆలయాలు, కట్టడాలు నగరేశ్వర ఆలయం వద్ద ఉన్న గాలి గోపురం గాలికి ఊగే ధ్వజ స్థంభం, గుట్టపైన ఉన్న జోగినాథ ఆలయం, రామాలయం, వెంకటేశ్వర ఆలయాల కట్టడాలు చరిత్రకు సజీవసాక్షాలని అన్నారు. అనంతరం శెట్పల్లిలోని పురాతన శంబుని ఆలయాన్ని దర్శించారు. నాగన్న బావి పునరుద్ధరణ పనులు పూర్తి కావచ్చాయని త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్‌తో పాటు వెంకటేశం ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

కామారెడ్డిటౌన్, ఆగస్టు12: కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో గతవారం రోజుల నుంచి నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు పోలీసుస్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపకూడదని, అదేవిధంగా మోటార్‌సైకిల్‌పై వెళ్లే వ్యక్తులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వాహనాలను ఉంచుకుని, రోడ్డుమీద వెళ్లేటప్పుడు చూసుకుని వాహనాలను నడపాలని అన్నారు.కొందరు మోటార్ వెహికల్ చట్టాన్ని విస్మరించి నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం జరుగుతుందని వారిపైన స్పెషల్ డ్రైవ్ చేసి చట్టప్రకారంగా కఠిన చర్యలు తీసుకోనబడతాయని తెలిపారు.

పోచారం ప్రాజెక్టులో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

• కాపాడిన ఇద్దరు యువకులు

నాగిరెడ్డిపేట, ఆగస్టు12 : కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు పోచారం ప్రాజెక్టులోకి దూకగా ప్రాజెక్టు సమీపంలోనే ఉన్న ఇద్దరు యువకులు ఆ మహిళను కాపాడారు. ఈ ఘటన నాగిరెడ్డిపేటలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణానికి చెందిన వనం నాగరాణి కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోవడానికి పోచారం ప్రాజెక్టు గేట్ల వద్ద దూకడంతో అక్కడే ఉన్న నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామానికి చెందిన నరేష్, అఖిల్ పోచారం డ్యామ్ నుంచి ఆమెను వెంటనే నీటి నుంచి బయటకు తీసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పోచారం డ్యామ్ వద్ద ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాగరాణి కడుపులో నుంచి నీటిని తొలగించి ఆమెను వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

కామారెడ్డిటౌన్, ఆగస్టు12: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బీవీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీవీఎంరాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన లక్షలాది మంది విద్యార్థులకు సకాలంలో ఫీజు రియింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడం వలన చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన లక్షలాదిమంది విద్యార్థులకు సకాలంలో ఫీజు రియింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడం వలన చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అవ్వడం జరిగిందన్నారు. ఉన్నత విద్యా కోర్సులకు వెళ్లె విద్యార్థులు కూడా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలో అడ్మిషన్లు కోల్పోతున్నారని, ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీవీఎం జిల్లా ఇన్‌చార్జ్ బుల్లెట్ చక్రవర్తి,నాయకులు గడ్డం రవి, శివ, అజయ్,శివరాం, శ్రవణ్, అజయ్,అభిలాష్,శ్రీయేష్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం



మాట్లాడుతున్న డిప్యూటీ జిల్లా వైద్యాధికారి

పెద్దకొడప్‌గల్, ఆగస్టు12: పెద్దకొడప్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందిని నియమించడంతోపాటు, వసతులు మెరుగుపరుస్తామని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య తెలిపారు. సోమవారం పెద్దకొడప్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా విద్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు వైద్యాధికారి రెగ్యులర్‌గా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని, మంగళవారం నుంచి ఒక వైద్యాధికారిని రెగ్యులర్‌గా నియమిస్తున్నామని తెలిపారు. దీంతోపాటుగానే ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లను కూడా ఇక్కడ విధుల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక నుండి ఈ ఆసుపత్రిలో 24 గంటల పాటు ఆరోగ్య సేవలు అందజేస్తామని తెలిపారు. మండల ప్రజలకు ఆరోగ్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో తాగునీటి కొరతఉన్న మాట వాస్తవమేనని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండురోజుల కిందట ఆసుపత్రిలో సిబ్బంది లేక రోగులకు అసౌకర్యం కలిగిందని విధుల్లో ఉండాల్సిన వారులేక ఈ ఘటన చోటుచేసుకుందని, శనివారం విధులకు గైర్హాజరు అయినవారికి మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రోహిత్ కుమార్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను గడువులోగా పరిష్కారించాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 12: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కారించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 170 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని తెలిపారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని వివిధ శాఖల అధికారులకు సూచించారు. వారంరోజుల్లో పెండింగ్ ఫిర్యాదులను పూర్తి చేయాలని తెలిపారు. మొత్తం 170 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 86 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ సురేందర్, జడ్పీ సీఈవో చందర్‌నాయక్, సీపీఓ రాజారాం, డీపీఓ శ్రీనివాస్‌రావు, కలెక్టరేట్ ఏవో మసూర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్యాయత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 12: పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదని ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పెద్దకొడప్‌గల్‌లో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకొడప్‌గల్‌లో మండలంలోని వడ్లం గ్రామానికి చెందిన రైతు మంతోల అంజయ్య గత కొద్దినెలల కిందట తనకు చెందిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం రాలేదని ఆర్‌ఐ పండరిని సంప్రదించాడు. పట్టాపాసుపుస్తకం కోసం ఖర్చు అవుతుందని చెప్పడంతో ఇందుకు గాను ఆర్‌ఐ పండరికి రూ.20వేలు చెల్లించినట్లు తెలిపాడు. డబ్బులు ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టా పాసుపుస్తకం రాకపోవడంతో ఆర్‌ఐని అంజయ్య పలుమార్లు అడగగా త్వరలో వస్తుందని తెలిపాడే తప్ప పట్టా పాసుపుస్తకం రాలేదని వాపోయాడు. ఈ విషయం గురించి ఆర్‌ఐని ఎన్నిసార్లు అడిగినా ఫలితం లేకపోవడంతో సోమవారం కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండగా అంజయ్య అక్కడకు చేరుకుని పురుగుల మందు తాగి ఆత్మాహత్యాయత్నం చేశాడు. దీంతో తహసీల్దార్‌తో పాటు అధికారులు అప్రమత్తమై బాధితుడి నుంచి పురుగుల మందు డబ్బా తీసుకుని ఆసుపత్రికి తరలించారు. కొడప్‌గల్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం గురించి మండల తహసీల్దార్ దశరథంను వివరణ కోరగా అంజయ్య తాము ప్రజావాణి కార్యక్రమంలో ఉండగా వచ్చాడని, తనకు పట్టాదారు పాసుపుస్తకం రాలేదని అడుగుతూ పురుగుల మందుడబ్బా మూత తీసి తాగే క్రమంలో తాము స్పందించి పురుగుల మందు డబ్బాను లాక్కుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అయితే అంజయ్య ఆర్‌ఐ పండరికి డబ్బులు ఇచ్చిన విషయం తన దృష్టికి రాలేదని ఈ విషయంపై విచారణ చేసి వాస్తవంగా ఆర్‌ఐ పండరి డబ్బులు తీసుకున్నట్లు తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సైబర్‌వలలో చిక్కి మోసపోయిన యువకుడు

బాన్సువాడటౌన్, ఆగస్టు12: సైబర్ వలలో చిక్కి ఓ యువకుడు మోసపోయిన ఘటన బాన్సువాడలో సోమవారం వెలుగుచూసింది. సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామానికి చెందిన అంకం విష్ణువర్ధన్ జూలై 29న గూగుల్‌లో జాబ్‌కోసం సర్చ్ చేశాడు. కాగా ఈనెల 7న ఆయన ఫోన్‌నెంబరుకు జాబ్ వచ్చిందని వాట్సాప్ మెసేజ్‌వచ్చింది. డాటా ఎంట్రీ జాబ్ అని మెసేజ్‌లో తెలపడంతో విష్ణువర్ధన్ యాక్సెప్ట్ చేశాడు. ఆ తర్వాత సైబర్ మోసగాళ్లు వర్క్ లింక్ పంపగా ఆ పనిని పూర్తిచేసి ఈనెల 10న సబ్‌మిట్ చేశాడు. అయితే అదేరోజున సాయంత్రం చేసిన పని తప్పుగా ఉందని, కంపెనీకి లాస్ వచ్చిందని, చేసిన తప్పునకు కేసు అవుతుందని వాట్సాప్ కాల్ ద్వారా బెదిరించారు. భయపడిన విష్ణువర్ధన్ మోసగాళ్లు చెప్పిన విధంగా మొదట రూ.4750 ఫోన్‌పే చేశాడు. మళ్లీ కేసు కొట్టేయడానికి రూ.లక్షా 28వేల 700 పంపాలని చెప్పగా ఆ నగదును కూడా పంపాడు. జాబ్ పేరిట మోసం జరిగిందని తెలుసుకుని 1930కి కాల్ చేసిఫిర్యాదు చేశాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణ తెలిపారు.

తహసీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్

భిక్కనూరు, ఆగస్టు12: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన రాకేష్, ఎంఎస్‌ఎన్ కంపెనీలో పనిచేస్తున్న గోపాల్‌ను సోమవారం తహసీల్దార్ శివప్రసాద్ ఎదుట బైండోవర్ చేసినట్లు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వీరిరువురు ప్రతీరోజు 100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు అనవసరంగా ఫోన్ చేస్తూ పోలీసు సిబ్బంది సమయాన్ని వృధా చేయ్యడంతోపాటుగా గ్రామంలో మద్యం సేవించి గొడవలు సృష్టించడం చేస్తున్నారని అన్నారు. దింతో ఇరువురిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయ్యడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100ట్రోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

• ఆర్డీవోకు బీజేపీ నాయకుల వినతి

బాన్సువాడ, ఆగస్టు12: భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు నుంచి సోమేశ్వరం వరకు 66 ఫీట్ల పానాది యొక్క హద్దులను ఏర్పాటు చేయాలని, బాన్సువాడ పెద్ద ఫూల్‌వాగును కబ్జాకు గురిందని అన్నారు. దానిపైన విచారణ జరిపించాలని, బాన్సువాడ పట్టణంలోని 10శాతం భూములను సర్వేచేసి కబ్జా చేసి అమ్ముకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని బాన్సువాడ బీజేపీ నాయకులు ఆర్డీవోకు విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు తృప్తి శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్‌రెడ్డి, కోనాల గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు గంగారాం, పట్టణ కార్యదర్శి తోట శంకర్, చిరంజీవి భూమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.. కాపర్ కాయిల్ చోరీ

బాన్సువాడ, ఆగస్టు12: బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని పంటపొలంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్‌కాయిల్ చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్కోల్ గ్రామానికి చెందిన కొల్లూరు గంగారాం గత ఐదేళ్లుగా ముప్పిడి వెంకట్‌రెడ్డి పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అయితే వెంకట్‌రెడ్డి పొలంలోగల ట్రాన్స్‌ఫార్మర్ గత 6 నెలలుగా పని చేయడం లేదు. ప్రతీరోజు మాదిరిగానే రైతు గంగారాం పొలం వెళ్లి చూడగా అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయ్యి అందులో గల కాపర్ కాయిల్స్ కనిపించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాపర్ కాయిల్స్ విలువ రూ.10వేల ఉంటుందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించొచ్చు'

బాన్సువాడటౌన్, ఆగస్టు 12: పట్టుదలతో శ్రమిస్తే సాధ్యం కానిదంటూ ఏది లేదని చెస్ బాక్సింగ్ ఛాంపియన్ ప్రతిభ తక్కెడపల్లి అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని రిఫుల్స్ లెర్నింగ్ క్యాంపస్ పాఠశాలకు విచ్చేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితాన్ని సరైన మార్గంలో నడిపించే సత్తా కేవలం ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. ప్రతీ విద్యార్థి తన లక్ష్యం నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనిల్ పాటిల్, ప్రధానోపాధ్యాయులు నర్సింగ్‌రావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకుని సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందాలి



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 12: సాంకేతికతను అందిపుచ్చుకుని సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీకళా శాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవవేడుకలకు హాజరై మాట్లాడారు. సమాజంలో సాంకేతిక రంగం పుంతలు తొక్కుతున్న తరుణంలో ఒక్కక్లిక్‌తో అనేక సమాచారాలను తెలుసుకోవచ్చని తెలిపారు. యువత సామాజిక స్పృహ తోటి సమాజంలో సేవ గుణాన్ని అలవర్చుకోవాలని, దేశరక్షణ సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ లాంటివి యువత తలుచుకుంటే సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతశివకృష్ణమూర్తి, చాట్లవంశీ, మాజీ కౌన్సిలర్ సుధాకర్, ఐఎస్ ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సొలంకి, రవళి, సీఈవో అమృతరాజేందర్, సాందీపని విద్యాసంస్థల సీఈవో హరిస్మరణ్‌రెడ్డి, డైరెక్టర్ బాలాజీరావు, ప్రిన్సిపాల్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

కంట్రిబ్యూటర్లు కావలెను

కామారెడ్డి జిల్లా పరిధిలో ఈ దిగువ పేర్కొన్న కేంద్రాల్లో వార్తల సేకరణకు కంట్రిబ్యూటర్లు కావలెను. అభ్యర్థుల కనీస విద్యార్హత ఇంటర్మీడియెట్. తెలుగు భాషలో చక్కని పరిజ్ఞానం, సంఘటనలను వార్తలుగా మలచగలిగే నైపుణ్యం ఉండాలి. అభ్యర్థులు సంబంధిత మండలవాసులై ఉండాలి.

-: పనిచేయవలసిన కేంద్రాలు :-

❖ కామారెడ్డి అర్బన్ ❖ కామారెడ్డి క్రైం
❖ పాల్వంచ ❖ దోంగ్లీ ❖ బాన్సువాడ రూరల్
❖ తాడ్వాయి ❖ జుక్కల్ ❖ ఎల్లారెడ్డి రూరల్

ఆసక్తి గల అభ్యర్థులు తేది : 17-08-2024 (శనివారం) రోజున నిజామాబాద్ ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఉ॥ 10:30 గం॥లకు జరిగే రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావలెను.

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం

గొల్లపల్లి రోడ్, గ్రా॥ ధర్మారం (బి), మం॥ డిచ్‌పల్లి, జి॥ నిజామాబాద్.
సెల్: 99854 11258, 99854 11461



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి	
శాంతి	ఓసీ
దర్శన్	మురారి
ప్రియా 70	కల్కి
ప్రియా 35	కమిటీ కురాళ్లు

బాన్సువాడ	
మహేశ్వరి	భవనమ్
వెంకటేశ్వర	తుఫాన్, కమిటీ కుర్రాళ్లు

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	160	200	220
వెన్‌కాబ్(కిలో)	170	220	230



AJ CLASSIFIEDS


CHANGE OF NAME

I, DAYYALA SUDHAKAR S/O DAYYALA SAILU (OLD NAME) R/O H.NO. 2-109/1, RANAMPALLY, RUDRUR MANDAL, NIZAMABAD DIST, TS., HAVE CHANGE MY SURNAME AS DAYALA SUDHAKAR S/O DAYALA SAILU (NEW NAME) AJZ

మా చిత్రంలో నటించే అవకాశం

★ [illegible] రామానాయుడు స్టూడియోలో షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి [illegible] సెల్. 7981403355కు [illegible] Hyd. [illegible] AJH-002570

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
కామారెడ్డి : 9985411453